(ప్రకాశము)

ఉ. చేఁపలకంపుచే నెగడి చెప్పఁగరాని యసహ్యభావముం
జూపెడి నాశరీరమును జూచి వరింపఁగ నిచ్చగించె దీ
వోపికమాని, దీన సుఖమున్నదె? లేదొ? గ్రహింపవయ్యయో
పాపపుమారుబారిఁ బడి పండితభావము రిత్తపుత్తురే!

మ. అనఘా! మానవజన్మమెత్తుట యసాధ్యం బగ్రజత్వమ్ము గై
కొనుటన్నన్ గడు దుర్లభం బరియు నియమం జేకుఱెన్ మీఁద గా
సిని లెక్కింపక మౌనివై తపమువాసిన్ జెంది పెంపొందు నీ
వనిమిత్తమ్ముగ మారుబారిఁ బడి నన్నాసింపఁగాఁ జెల్లునే?

పరా— నాకుఁ దపమును జపమును బ్రహ్మచర్యమును బూరుషార్థమును నీవే. నీకంటె నాకింపగునప్పు డావిషయమై నాకెందుకు విరక్తి గలిగించెదవు? (యోచించి) పోనిమ్ము పాపము. నీకీ కంపు మనమ్మున నేవంబు గలిగించుచున్నది కాఁబోలును సుందరీ!

క. మీనపుగంధము నీ త
న్మేనిన్ బాయుందుఁగాక సుకృతముగ నా
యానతి నిఁక పరిమళముగ నీ
మేనన్ వ్యాపించుఁగాక మేకొనుఁగాతన్.

ఇఁక మాటాడక నన్నాదరింపుము. (మేలఁ జేయి పట్టుకొనును)

మత్స్య— (తనశరీరము నాఘ్రాణించుచు నటించి) ఔరా! యీమహాత్ముఁడు నా కెంతటియుపకృతి నాచరించినాఁడు. ఇందులకీ యనఘుని కేమి ప్రత్యుపకారము సేయఁగలను? ఇట్లగుఁగాక. (ప్రకాశము)

ఉ. తుంగకుచా కెంత తెల్లనె? బునుఁగింపుగాదె? యెటులింగనే? స్పృతిన్
జెందుము చిత్తవృత్తి నిటు చిందరవందర చేయనేల? నా
యందున నీమనమ్మునకు సంతసమేని ఘటన్మనోరథ
మ్మొందఁగఁ జేతు నోర్ద్వనకుఁ బోఁగఁగవు ముదుపుమ్ము నిమ్మగన్.

పరా— (పుట్టదిగి యామె కరమును బట్టికొని దింపఁబోవును)

మత్స్య— (దిగి పుట్టనొక కొయ్యకుఁ గట్టి యొడ్డెక్కును)

పరా— (మదనావేశములోఁ గౌఁగిలింపఁ బోవును)

మత్స్య— (తనలో) ఇఁక నెట్లయిన నియ్యనఘుఁడు నన్ను విడువఁడు. నా తప్పిదము తల్లిదండ్రులు తెలియఁగకుండ నెట్లు దాఁచికొననేర్తును.

సత్యవ— (ఆశ్చర్యముతో) ఔరా! ఈమహానుభావుని తపోమహిమ! ఏక గోరన నదియే సంఘటించుచున్నాఁడు! ఇట్టి పరమపావనుని యనుసంబంధ్య-మున కెంతటి పుణ్యము చేసికొంటినో.

(తల వంచి నిలువఁబడును.)

పరా— (మోమునెత్తి) లజ్జావతీ! ఆ పశ్చిమదిశం జూడుము.

క. సుమ్మ్రప తెల్లెడ ఝుంకా,
నమ్ములు పొసరించుచుండె తావిలుకల సొ
త్తమ్ములుఁ బికములుఁ గేకులు,
నిమ్ముగ మొనరించుఁ గామసామ్రాజ్యముతో.

చెలీ! నీకు నేఁడు కడు సుదినము.

క. సర్వోత్కర్షమ్మున సూ
ర్యద్యుతితో నీకుఁ గొమరుఁడై పుట్టఁగ వీ
యాద్యుఁడు నారాయణుఁ డా
విద్యాసిద్ధికతన జగము వెలయుగ జెలియా!

సంశయింపకుము. ఈరహస్యమ్ము నుర్వీదమైయుండుఁ. కొలఁది కాలముననే నీకు నొక యుత్తమవంశసంభవుం డగు భూపాలుండు పతి కాఁగలఁడు.

ఉ. భారతకర్తయై తనరు కపాలయతీశ్వరుఁను గాంచు నీవనుక
భారతవంశము న్నిలిపి సాగనకీర్తి నహీంతు పూరుషీ
ధీరత గోలుపోయి వెలితం బడు నొక్కొ? పరాశరుండు, సం
సారసుఖమ్ములకు మరగు జాల్మరులకో? యనఘుల్ బుషీశ్వరుల్.

తమ్ము జాగుసేయకుము. (నిష్క్రమించుదురు.)

గద్య.

ఇది శ్రీ... తిరుపతి వేంకటేశ్వరులచే రచియింపఁ
బడిన పాండవజననమ్మునఁ బ్రథమాంకము.

తే. గీ. బ్రతికి యున్నప్పు డుమాటను బాటి చేసి
మృతి గనినపిమ్మటను దనుక్రతు లొనర్చి
యెవఁడు తండ్రికి సమ్మోద మొసఁగఁజేయు
వాఁడె పుత్త్రుండు సఫలంబు వానిబ్రతుకు.

క. "శ్రీరాముఁ డొక్కరుండును
బూరుం డొక్కరుఁడు దక్కఁ బుత్త్రులలోనన్
లేరు జనకునాజ్ఞను గర
మారాధించిన వినీతు" లందురు పెద్దల్.

కావుననే వారి నిప్పటికిని గౌరవ ప్రశంసా పాత్రములలో నగ్రగణ్యులుగాఁ జెప్పికొనుచున్నారు.

క. వ్రతములుఁ దపములు జపములు
పితృసేవకు లోఁచ్చు తనదు పెంపున కెల్లన్
గతి తండ్రియె కావుననే
"పితృదేవోభవ" యటంచు వేదము బలుకున్.

(పరికించి) తండ్రిగారేదియో యోజించుచున్నారు. (సమీపించి నమస్కరించును.)

శంత — (కౌఁగిలించుకొని) కుమారా! ఆయెడఁ గూర్చుండుము.

భీష్మ — (కూర్చుండి) తండ్రీ! "మీ రేదియో తీరరాని విచారము మనమున నిడికొని కుందుచున్నా"రని మన మంత్రులు మొదలగువారు చెప్పికొను చున్నారు. తమకును దుర్లభములగు కోరికెలు కలుగునా? అట్లయినచో నిఁక జగమ్మునఁ గృతార్థు లెవ్వరు?

చ. అనుపమమైన రాజ్యము, మహాత్ములు మంత్రులు, శత్రురాజమ
ర్దనమగు తేజమున్, ధన మదభ్రము, సౌఖ్యము కొల్ల, నందనుం
డనిమిషవాహినీప్రభవుఁ డన్నిఁట నున్నతి గాంచి మించి వా
రని వలపంత లోఁగొని కరంబు భరంబుగఁ గుందనేటికిన్.

శంత — (తనలో) నాకుఁగల యీకోరికె వీనితో నేమని చెప్పుదును? ఛీ! కామ మెంత గర్హ్యము? అందునను,

చ. కొమరులు గూఁతులుం గలిగి కొండొక ప్రాయము వోయి యప్పుడున్
దమి నిలుపంగఁజాలక వృథావ్యసనంబు మనంబు నొంపఁ బా
రము నెఱుఁగంగనేరక దురంతపుఁబెండిలిగోరుఁ బో! లులా
యమువలె మంచిచెడ్డలకు నాత్మను జొన్పని మూఢుఁ డక్కటా!

నీయందు నేను గౌరవము లేనివాఁడఁ గాను. నన్నారక మోమోట పెట్టకుము. విచ్చేయుము. అంత పలసినచోఁ బుత్రునికి బుద్ధిచెప్పుము.

గంగ— ఈ యనఘుని మనము పూర్తిగాఁ జెడియున్నది. ఇఁక నే నేమిపచించినను లాభము లేదు. పోయి కొమరునికే బోధింతుఁగాక!

(నిష్క్రమించును)

అంబ— (తనలో) ఈ పెనలన నీ రణము విచ్ఛిన్నమైనదని యనుకొంటిని. కాని యపంధ్య ప్రయత్నుం డగుటచే నిమ్మహనీయుం డీపె మాటలను వినిపించుకొననే లేదు. (పండ్లు పటపట గొఱికి) ఎల్లేని వాని శిరము ధరఁ ద్రెళ్ళపలయు. నా పరిభవానలము చల్లాఱపలయు. స్త్రీననికదా! నన్నింత సైచ్యముఁగాఁ జూచుట! కానిమ్ము,

తే. గీ. స్త్రీల పట్టుదలయు స్త్రీల సామర్థ్యంబు
స్త్రీల యోగ్యతయును స్త్రీల మనముఁ
దెలిసికొనెడిఁ గాక దేవవ్రతుం డొక్క
యంబ కారణమున ననద యగుచు.

(భీష్ముఁడు రథసహితముగా ప్రవేశించును)

భీష్మ— (వినయముతో)

తే. గీ. అంజలి ఘటింతు మీకు వీరాగ్రగణ్య!
మ్రొక్కెదను మీ పదముల కమోఘచరిత!
ఇదె నమస్కారమయ్య మునీంద్రవంద్య!
అయ్య! సాష్టాంగ మిదుగో లోకైకపూజ్య!
ఈ నా మనవి యొకటి చిత్తగింపవలయు.

ఉ. నే రథమందు మీరు ధరణీతలమందును నుండి పోరు నీ
తీరు నుతింతురే? రణవిధిజ్ఞులు నన్నిది నీదు మందురో
తేరకి మీరుఁగూడఁ బ్రయాతింతురొ యానతి యీఁదగుఁ బహో
దారచరిత్ర! మీ కొరులు ధర్మము చెప్పెడిపాటివారలే?

పర—(సంతోషముతో) గాంగేయా! నీ తెలివితేటలకు నాకుఁ గడు సంతోషమగుచున్నది. నీ విప్పుడు నమస్కరింపవేని నిన్ను శపించియే యడఁచివేయుదును. ఇఁక నిన్నాశీర్వదింపవలసియున్నను నే నిన్ను జయింపఁ బూనుకొంటచే విజయము తప్పఁ దక్కిన శ్రేయస్సులు గలుగునట్లాశీర్వ

